పోలీసు విధులపై అవగాహన కోసమే ఓపెన్‌హౌస్

- భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే
- జిల్లాల్లోని పలు మండలాల్లో ఎస్సైల ఆధ్వర్యంలో నిర్వహణ

ఆయుధాల గురించి వివరిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

భూపాలపల్లి రూరల్/ కాళేశ్వరం/ మ ల్హార్/ మహదేవపూర్/ కాటారం/ చిట్యా ల/ రేగొండ/ గణపురం/ పలి మెల, అక్టోబర్ 29 : విద్యార్థులకు పోలీసు విధులపై అవగాహన కల్పించడా నికే ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తు న్నట్లు ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. పోలీసు అమరవీరుల సం స్మరణ (ఫ్లాగ్ డే) వారో త్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం, కాళేశ్వరం, కొ య్యూరు, మహదేవపూర్, కాటారం, గణ పురం, చిట్యాల, రేగొండ, పలిమెల పో లీస్ స్టేషన్లలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కేంద్రంలో నిర్వ హించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్పీ హాజరయ్యారు. భూపాలపల్లి పట్ట ణానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశా లల విద్యార్థులకు ఎస్పీ స్వయంగా పోలీ సులు ఉపయోగించే ఆయుధాలు, బీడీ టీమ్ ఎక్విప్‌మెంట్, నూతన చట్టాలు, షీ టీమ్స్, భరోసా సెంటర్స్, కమ్యూనికేషన్ సిస్టం, ఫింగర్ ప్రింట్ డివైస్ వల్ల కలిగే ఉపయోగాలు, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ని బంధనలు, సైబర్ నేరాలపై వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరం జరుగగానే 1930 టోల్ ఫ్రీ నంబ ర్‌పై విద్యార్థులకు అవగాహన ఉండాల ని సూచించారు. బాలికలు, మహిళల రక్ష ణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం, షీ టీమ్స్ పని తీరు, పోలీసు శాఖకు సంబం ధించిన వివిధ యాప్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (ఆపరేషన్) బోనాల కిషన్, భూపా లపల్లి డీఎస్పీ సంపత్‌రావు, భూపాలపల్లి సీఐ నరేశ్‌కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు నగే శ్, కిరణ్, రత్నం, శ్రీకాంత్, ఆర్‌ఎస్‌ఐలు, జిల్లా పరిధిలోని ఎస్సైలు పాల్గొన్నారు. కాటారంలో డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, సీఐ నాగార్జునరావు, ఎస్సై అభినవ్, చిట్యాల లో సీఐ మల్లేశ్‌యాదవ్, ఎస్సై శ్రావణ్ కు మార్, ఏఎస్సై మధుసూదన్, సిబ్బంది లాల్ సింగ్, నవీన్, కోమల, సువిద్య కళా శాల కరస్పాండెంట్ రాజు, కాళేశ్వరంలో ఎస్సై చక్రపాణి, మల్హార్ మండలం కొ య్యూరులో ఎస్సై నరేశ్, మహదేవపూ ర్‌లో సీఐ రామచంద్రరావు, ఎస్సై పవన్ కుమార్, కాంప్లెక్స్ హెచ్‌ఎం బండం రాజి రెడ్డి, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రెడ్డి, పోలీ సులు కిరణ్, తిరుపతి, కిషన్, గణపురం లో ఎస్సై అశోక్, రెండో ఎస్సై లాల్, హె డ్ కానిస్టేబుల్ రమేశ్‌బాబు, పోలీస్ సి బ్బంది సందీప్, శ్రీధర్‌రావు, జడ్పీఎస్‌ఎస్ హెచ్‌ఎం దేసు సతీష్‌కుమార్, పాఠశాల కరస్పాండెంట్ అనిశెట్టి భానుచందర్, డైరె క్టర్ రవి, ప్రిన్సిపాల్ స్రవంతి, రేగొండలో ఎస్సై సందీప్‌కుమార్, పలిమెలలో ఎస్సై తమాషారెడ్డి, కేజీబీవీ టీచర్లు, సివిల్, టీజీ ఎస్పీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గోదాములను పరిశీలించిన డీఎం

గోవిందరావుపేట, అక్టోబర్ 29 : గోవిందరావుపేట, తాడ్వాయి మండ లాల్లో రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లా రైస్ మిల్లర్ల ద్వారా అనుమతించి నిల్వ ఉంచిన బియ్యం గోదాములను పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ బీ రాంపతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బఫర్ గోదాంలలో ఉంచిన బియ్యం నిలువలు ప్రభుత్వం నిర్దేశించిన ఎఫ్‌ఏ క్యూ ప్రమాణాలకు లోబడి ఉన్నా యని తెలిపారు. గోదాం అధికారులకు, టెక్నికల్ అసిస్టెంట్లకు పలు సూచనలు చేశారు. కస్టం మిల్లింగ్ రైస్‌ను నాణ్యత ప్రమాణాలను పరిశీలించి మాత్రమే తీసు కోవాలని, లేదంటే చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. గోవిందరావుపేట, పస్రా పరిధిలోని పలు రేషన్ షాపులను తనిఖీ చేసిన ఆయన బియ్యం నాణ్యతపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు.

భూగర్భ జలాల నియంత్రణపై అవగాహన

వెంకటాపూర్, అక్టోబర్ 29 : వర్షపు నీరు వృథా కాకుండా భూమిలోకి ఇంకే లా కృషి చేయాలని భూగర్భ జలశాఖ ఉప సంచాలకులు మల్లికాదేవి అన్నారు. మం గళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ మైనార్టీ కళాశాలలో భూగర్భ జలశాఖ ఆ ధ్వర్యంలో భూగర్భ జలాల పెంపుపై అవ గాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅ తిథిగా మల్లికాదేవి పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఇంటి ఆవరణలో, కార్యాలయాల్లో, పాఠశాలలు, పరిశ్రమల్లో ఇంకుడుగుంత లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మొక్క లు నాటడం వలన కూడా నీటి ప్రవాహా న్ని అడ్డుకొని భూగర్భ జలాలు పెంచవ చ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా శాల ప్రిన్సిపాల్ వందన, జిల్లా ఆర్‌ఎల్‌సీ రమేశ్, ఎస్సై జక్కుల సతీశ్, సాల్మాన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

కాటారంలో ఏఈవోల నిరసన

కాటారం, అక్టోబర్ 29 : సస్పెండ్ చేసిన ఏఈవోలను తిరిగి విధుల్లోకి తీసు కోవాలని డిమాండ్ చేస్తూ రైతునేస్తం కార్యక్రమంలో ఏఈవోలు నిరసన తెలిపా రు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం జరిగిన రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో నల్ల బ్యాడ్జీలతో ఏఈవోలు నేలపై కూర్చొని నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఏఈవో లను విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే మరిన్ని ఆందోళనలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఈవోలు రాజన్న, దివ్య, సరిత, ప్రవళిక పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, CHANDRAMATHI DEVI IDULAPURAM (Old Name), W/o BOLLOJU VENKATESHWARLU My name changed as PAVANI CHANDRAMATHI DEVI BOLLOJU (New Name) W/o BOLLOJU VENKATESHWARLU and R/o H.No. 6-8-76, Brahmanawada, Hanamkonda, Hanumakonda Dist., TG., India, and solemnly declare.

CHANGE OF NAME
★I, MAJAHAR SULTHANA W/o SHAIK RASHEED NAWAZ H.No: 11-23-113, Tilak Road, L.B. Nagar, Warangal, Warangal Dist Pin-506002. TG, Here by declare that. I have changed my name MAZHAR SULTHANA and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

అధికారుల అండతోనే ఎరువుల అక్రమ దందా

మహదేవపూర్, అక్టోబర్ 29 : అధి కారుల అండతోనే మండలంలో ఎరు వుల అక్రమ దందా కొనసాగుతున్న దని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్ ఆరోపించారు. మంగ ళవారం ఆయన మాట్లాడుతూ వ్యవ సాయ శాఖ అధికారుల నిర్లక్ష్య ధోర ణితో మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపుల నుంచి ఎరువులు సరిహద్దు దాటి మహారాష్ట్రకు తరలిపోతున్నట్లు చెప్పారు. తక్కువ ధర ఉన్న ఎరువు లను అధిక రేటుకు మహారాష్ట్రకు విక్ర యిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటు న్నారని, నాసిరకం ఎరువులను మండ లానికి చెందిన రైతులకు విక్రయిస్తూ న్నారన్నారు. ఉన్నతాధికారులు మండ లంపై ప్రత్యేక నిఘా పెట్టి అక్రమ ఎరు వుల రవాణాకు అడ్డుకట్ట వేసి, బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ములుగు డీఎంహెచ్‌వోగా గోపాల్‌రావు

ములుగు, అక్టోబర్ 29 (నమస్తే తెలంగాణ) : ములుగు డీఎంహెచ్‌వో గా గోపాల్‌రావును నియమిస్తూ ప్ర భుత్వం మంగళవారం రాత్రి ఉత్తర్వు లు జారీచేసింది. జయశంకర్ భూపా లపల్లిలో డిప్యూటీ సివిల్ సర్జన్‌గా పని చేస్తున్న ఆయనను ములుగుకు బదిలీ చేసింది. ఇక్కడ పని చేస్తున్న డీఎంహె చ్‌వో అప్పయ్యను బదిలీ చేయగా ఆయనకు ఇంకా పోస్టింగ్ ఇవ్వనట్లు తెలిసింది.

చెట్ల పొదల్లోకి దూసుకెళ్లిన కారు

గణపురం, అక్టోబర్ 29 : మండ లంలోని కర్కపల్లిలో టాటా ఏస్ వా హనాన్ని తప్పించబోయి కారు చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. స్థానికుల క థనం ప్రకారం.. టాటా ఏస్ వాహనం శ్యామ్ నగర్ నుంచి కర్కపల్లి ప్రధాన రహదారి ఎక్కిస్తుండగా పరకాల నుం చి భూపాలపల్లి వైపు కారు వేగంగా వస్తున్నది. ఈ క్రమంలో కారు డ్రైవర్ టాటా ఏస్‌ను తప్పించబోయి దానికి తగిలి చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. ప్ర మాదంలో టాటా ఏస్ డ్రైవర్ నరేశ్‌కు గాయాలు కాగా 108లో భూపాలపల్లి 100పడకల ఆసుపత్రికి తరలించారు.

బుడా పరిధిలోకి భూపాలపల్లి జిల్లా..

- 12 మండలాలు, 2,001 గ్రామాలతో ఏర్పాటు
- గెజిట్ విడుదల చేసిన ప్రభుత్వం

భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయం

కృష్ణ కాలనీ, అక్టోబర్ 29 : రాష్ట్ర ప్ర భుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొత్తాన్ని భూపాలపల్లి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ (బుడా)గా ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ సిఫార్సుల మేరకు భూపాలపల్లి పట్టణం నుంచి 2,293 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం పరి ధిలోని మారుమూల గ్రామాలను సైతం కలుపుతూ సమగ్ర నివేదిక తయారుచేసి బుడా ఏర్పాటుకు అధికారులు ఈనెల 3న ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపా రు. దీనిని పరిశీలించిన ప్రభుత్వం భూ పాలపల్లి మున్సిపాలిటీతో పాటు 12 మండలాల్లోని 221 రెవెన్యూ గ్రామా లను కలుపుతూ బుడా ఏర్పాటుకు సో మవారం గెజిట్ విడుదల చేసింది. ఈ మేరకు జీవో నంబర్ 179 ప్రకారం పుర పాలక సంఘం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి దాన కిశోర్ ఉత్తర్వులను మున్సిపాలిటీ కార్యాలయానికి పంపించారు.

కలిసొచ్చిన సహజ వనరులు

మున్సిపాలిటీ పరిధిలోని చుట్టూ 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలను కలుపుతూ మొదట అధికారులు భూపా లపల్లి అర్బన్ డెవలప్‌మెంట్ ఆఫ్ అథా రిటీ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి నప్పటికీ అవి పరిగణలోకి రాలేదు. కాళే శ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పుష్కలమైన నీటి వసతి, కేటీపీపీలో అధిక విద్యుత్ ఉ త్పత్తి, బొగ్గు గనులు వంటి తదితర విలు వైన సహజ వనరులు జిల్లాలో పుష్క లంగా ఉండడంతో ప్రజాప్రతినిధుల విజ్ఞ ప్తి మేరకు ప్రభుత్వం రెండో సారి సమగ్ర నివేదికను తయారు చేయించింది. రెం డోసారి పంపించిన ప్రతిపాదనలను పరి శీలించిన ప్రభుత్వం దానికి ఆమోదం తెలిపింది. దీంతో జిల్లాలోని మారుమూ ల అటవీ గ్రామాలకు సైతం మహర్దశ రా నుంది. అంతేకాకుండా అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా లు అధిక నిధులు వెచ్చించే మార్గమం సు గమం కానుండడంతో జిల్లాలోని మా రుమూల గ్రామాలతోపాటు భూపాలపల్లి పట్టణం కొత్త రూపురేఖలు దిద్దుకోనుం ది. పాలనపరమైన కొత్త వ్యవస్థలు, విధా నాలు జిల్లాలో అమలు కానున్నాయి.

వ్యవసాయ భూములకు పెరుగనున్న డిమాండ్

బుడా ఏర్పాటయితే మున్సిపల్ పరిధి లోనే కాకుండా గ్రామాల్లోని వ్యవసాయ భూములకు డిమాండ్ పెరిగే అవకాశాలు ఉన్నాయి. గ్రామాల్లో సైతం లే అవుట్లు ఏర్పడనున్నాయి. బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులు బుడా నుంచి సులభంగా లభించే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఇరుకుగా ఉన్న అంతర్గత రోడ్ల విస్తరణతో పాటు మొక్కల పెంపకం, జంక్షన్లు అభి వృద్ధి చెందనున్నాయి. పట్టణంతోపాటు గ్రా మాల్లోని ఖాళీ స్థలాలు, పరిశ్రమల ఏర్పాటు, చెరువుల పరిరక్షణతో పాటు ప్రత్యేక జోన్లు ఏర్పాటు చేయనున్నారు. ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు చేసే అవకాశం ఉందని మున్సిపాలిటీ అధికా రులు తెలిపారు.

ఐదుగురు అధికారులతో ప్రత్యేక కమిటీ

జిల్లాలో ఏర్పాటు కానున్న బుడా సంస్థకు కలెక్టర్ చైర్మన్‌గా, అదనపు కలె క్టర్ వైస్ చైర్మన్ గా, సభ్యులుగా ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, పురపాలక శాఖ డైరెక్టర్ (డీఎంఏ), డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ అధికారి వ్యవ హరిస్తారు. బుడా సంస్థ పరిధిలోకి వచ్చే గ్రామాల్లో లే అవుట్లు, భవన నిర్మాణ, పారిశ్రామిక తదితర కీలక అనుమతులు మినహాయించి, మిగతా కార్యకలాపాలు పంచాయతీ పరిధిలోనే కొనసాగుతాయి.

టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

ములుగురూరల్, అక్టోబర్ 29 : ధన్వంతరి జయంతిని పురస్కరించు కొని ఆయుర్వేద డే సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోదీ మంగళవారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా రులు డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి పాల్గొన్నారు. మోదీ సందేశాన్ని విన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విపిన్‌కుమార్, వైద్యులు పవన్‌కుమార్‌తోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న 15ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, 89 ఉప కేంద్రాల సూపర్‌వైజర్లు, ఆరోగ్య కర్తలు, ఆశలు, ఎనమిది ఆయూష్ కేంద్రాల సిబ్బందితోపాటు ప్రజాప్రతి నిధులు, ప్రజలు పాల్గొన్నారు.

లక్ష్యసాధనలో బాలికలు ముందుండాలి

తాడ్వాయి, అక్టోబర్ 29 : ప్రస్తుత సమాజంలో బాలికలు లక్ష్యసాధ నలో ముందుండాలని తహసీల్దార్ గిరిబాబు అన్నారు. బాలికల దినోత్స వాన్ని పురస్కరించుకుని రూరల్ డెవలప్‌మెంట్ (ఆర్‌డీటీ) సంస్థ ఆధ్వ ర్యంలో మండలకేంద్రంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతువేదికలో నిర్వహించిన సమావేశానికి తహసీల్దార్‌తోపాటు ఎంపీడీవో సుమనవాణి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. అఘాయిత్యాలను ఎదుర్కొనే శక్తి, ధైర్యాన్ని అమ్మాయిలు కలిగిఉండాలని అన్నారు. కార్యక్రమంలో సంస్థ సంజిత్‌కుమార్, రమేశ్, సీఈవోలు అంజనప్ప, లక్ష్మణమూర్తి, ప్రతాప్, గంగాధర్‌లతోపాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తవ్వకాలు

కన్నాయిగూడెం, అక్టోబర్ 29 : మండలంలోని ఏటూర్ ఇసుక క్వారీ కోసం గోదావరి మధ్యలో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టితో రోడ్డు వేయడంతో మంగళవారం రెవెన్యూ అధికారులు పరిశీలించారు. ఇసుక క్వారీ నిర్వాహకులు అక్రమంగా గోదావరి తీరంలో మట్టి తవ్వకాలు చేప ట్టినట్లు అందిన సమాచారం మేరకు ఆర్ఐ గణేశ్ అక్కడికి చేరుకుని పరిశీ లించారు. అనుమతులు లేకుండానే భారీగా మట్టి తవ్వకాలు చేపట్టినట్లు గుర్తించారు. ఉన్నతాధికారులకు దీనిపై నివేదించనున్నట్లు ఆర్ఐ తెలిపారు.

బుగులోని జాతర వేలం ఆదాయం రూ.3.5 లక్షలు

రేగొండ, అక్టోబర్ 29 : బుగులోని వేంకటేశ్వరస్వామి జాతర వేలం పా టల ఆదాయం రూ. 3,54,500 వచ్చినట్లు ఆలయ ఈవో బీ శ్రీనివాస్, చైర్మన్ రొంటల వెంకటస్వామి తెలిపారు. ఉత్సవాల్లో పేలాలు, పుట్నాలు, కొబ్బరి కాయలు, లడ్డూ ప్రసాదాలు అమ్ముకోవడానికి మంగళవారం జీపీ కార్యాలయంలో వేలం పాట నిర్వహించారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ కవిత, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి గంగులకు గండ్ర పరామర్శ


లక్ష్మీనర్సమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న గండ్ర వెంకటరమణారెడ్డి

కృష్ణకాలనీ, అక్టోబర్ 29 : మాజీ మంత్రి, కరీంనగర్ ఎ మ్మెల్యే గంగుల కమలాకర్ తల్లి లక్ష్మీనర్సమ్మ ఇటీవల మరణిం చగా మంగళవారం మాజీ ఎమ్మె ల్యే గండ్ర వెంకటరమణారెడ్డి క రీంనగర్‌లోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. లక్ష్మీనర్స మ్మ చిత్రపటం వద్ద నివాళుల ర్పించారు. చిట్యాల మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుం భం క్రాంతికుమార్‌రెడ్డి, శాయంపేట మాజీ ఎంపీపీ తిరుపతిరెడ్డి ఉన్నారు.

గోరికొత్తపల్లి మండలంలో..

రేగొండ : గోరికొత్తపల్లి మండలం దామరంచపల్లె గ్రామానికి చెందిన పలువురు మృతుల కుటుంబాలను మంగళవారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పరామర్శించారు. బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కొత్త కృష్ణారెడ్డి నానమ్మ అమృతమ్మ, ఇదే గ్రామానికి చెందిన వీరలక్ష్మి ఇళ్లకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.

ఇద్దరికి నాన్ బెయిలబుల్ వారెంట్, జైలు.

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 29: భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని కారల్‌మార్క్స్ కాలనీకి చెందిన జిముడ రాజేశ్, దూదేకులపల్లి గ్రామా నికి చెందిన గుగులోత్ వినోద్ నేరాలు చేసి కోర్టుకు హాజరుకానందున ఫస్ట్ క్లాస్ కోర్టు మేజిస్ట్రేట్ జిల్లా కోర్టు జడ్జి మంగళవారం వారికి నాన్ బెయిల బుల్ వారెంట్ జారీ చేసింది. దీంతో వారిని అరెస్టు చేసి 14రోజులు రిమాం డ్‌కు తరలించినట్లు సీఐ నరేశ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ఎంపీడీవో ఆఫీసులో గదిని ఖాళీ చేసిన అటెండర్

- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన
- విధులకు సైతం హాజరైన అటెండర్

అటెండర్ ఖాళీ చేసిన గది

వాజేడు, అక్టోబర్ 29 : ఎంపీడీవో కార్యా లయ గదిలోని టేబుల్‌పై అటెండర్ సాయిబా బు కాళ్లు పెట్టుకొని నిద్రించిన విషయంపై ఇటీ వల 'నమస్తే తెలంగాణ'లో 'ఇల్లా.. ఆఫీసా' అనే శీర్షికన కథనం వెలువడింది. ఈ నేపథ్యం లో ఎంపీడీవో విజయ విచారణ చేపట్టారు. ఎంపీడీవో కార్యాలయంలోనే ఓ గది లో నివా సముంటున్న అటెండర్ సామగ్రితో సహ ఖాళీ చేయాలని ఆదేశించారు. సామగ్రిని ఖాళీ చే యకుండా ఎంపీడీవో ఆదేశాలు బేఖాతర్ చే యడమే కాకుండా ఆ మరుసటి రోజు నుంచి విధులకు సైతం అటెండర్ హాజరు కావడం లేదు. ఈ విషయంపై కూడా 'నమస్తే తెలంగా ణ' దినపత్రికలో కథనం వెలువడింది. దీనిపై మళ్లీ స్పందించిన ఎంపీడీవో విజయ అటెం డర్ సాయిబాబును గది ఖాళీచేయాలని ఆదే శించారు. దీంతో అటెండర్ సాయిబాబు సా మగ్రిని ఖాళీ చేయడంతోపాటు విధులకు సై తం హాజరు అవుతున్నాడు.

'సమిష్టి నిర్ణయాలతోనే ముందుకెళ్లాం'

మంగపేట, అక్టోబర్ 29 : కమలాపురం బి ల్ట్ కార్మికులకు సంబంధించిన వేతన సెటిల్ మెంట్ ఒప్పందంలో బిల్ట్ కార్మిక జేఏసీ స మిష్టి నిర్ణయాలతోనే ముందుకెళ్లామని, ఇం దులో ఏ ఒక్కరి వ్యక్తిగత నిర్ణయాలకు తావు లేదని వివిధ కార్మిక సంఘాల నాయకులు రా మిడి సురేశ్, ఖుర్బాన్ అలీ, రాంచందర్, వెం కట్‌రెడ్డి, రవిమూర్తి, వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం మాట్లాడారు. ఎన్సీఎల్టీ కోర్టు తీర్పులో యమునానగర్, క మలాపురం యూనిట్లు రెండింటికి కలిపి రూ.9కోట్ల49లక్షలు రాగా, అందులో కమలా పురం యూనిట్‌కు రూ.6కోట్ల49లక్షలు ఇచ్చి నట్లు తెలిపారు. అయితే ఎన్సీఎల్టీ కోర్టు ద్వా రా కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు. ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయించినట్లు తెలిపారు. కోర్టు ఖర్చులకు 680మంది కార్మి కుల్లో కేవలం 180 మంది కార్మికులు మాత్ర మే డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. మిగతా కారికులు న్యాయవాది ఫీజు కోసం డబ్బు ఇ వ్వకపోవడం వల్ల కోర్టులో కేసు నడపడం కష్ట మైందన్నారు. కార్మికులు సహకరించాలని జే ఏసీ పలుమార్లు కోరినా స్పందన లేదన్నారు. కార్మికులకు అన్యాయం చేయాల నే ఉద్దేశం జేఏసీ నాయకులకు లేదనే విషయా న్ని కార్మి కులు గమనించాలన్నారు. బిల్ట్ కర్మాగారం స్థానంలో ఏర్పాటు కాబోతున్న నూతన పరి శ్రమలో సర్వీసులో ఉన్న కార్మికులతోపాటు గ్రామంలోని చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు క ల్పించాలని లేబర్ కమిషనర్ సమక్షంలో జరిగిన ఒ ప్పం దంలో వారు కోరిన విషయాన్ని గుర్తు చేశారు.

కోల్ ఇండియాలో విజయపతాకం ఎగురవేయాలి

హాకీ క్రీడలు ప్రారంభించిన సింగరేణి డీజీఎం రవికుమార్

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 29 : రీజి నల్ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలువాలని సింగరేణి డీజీఎం రవికుమార్ అన్నారు. మం గళవారం కృష్ణకాలనీ అంబేద్కర్ స్టేడియంలో భూపాలపల్లి ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీజి నల్ లెవెల్ హాకీ క్రీడా పోటీలను నిర్వహించ గా డీజీఎం హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజిన ల్ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబర్చి త్వరలో జ రిగే కంపెనీ స్థాయి పోటీల్లో గెలుపొంది కోల్ ఇండియా పోటీల్లో సింగరేణి విజయ పతా కాన్ని రెపరెపలాడేలా చూడాలన్నారు.

మంగళవారం జరిగిన రీజినల్ లెవెల్ హాకీ లో ఆర్‌జీ-3 ఏరియా క్రీడాకారులు భూపాల పల్లి క్రీడాకారులపై గెలుపొంది కంపెనీ లెవెల్ క్రీడలకు అ ర్హత పొందారు. ఈ కార్యక్ర మంలో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, ఎస్ఆర్ పీవో పీ శ్రావణ్‌కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ పీ శ్రీనివాస్, స్పోర్ట్స్ కో ఆర్డినే టర్ తిరుమల్, జనరల్ కెప్టెన్ పీ శ్రీనివాస్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే పర్యవేక్షణకు అధికారుల నియామకం

భూపాలపల్లి రూరల్, అక్టోబర్ 29 : సా మాజిక, ఆర్థిక సర్వే ప్రక్రియ పర్యవేక్షణకు అ ధికారులను నియమించారు. జిల్లా నోడల్ అ ధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజ యలక్ష్మి, జిల్లా కోర్ కమిటీ అధికారులుగా కా టారం సబ్‌కలెక్టర్ మయాంక్‌సింగ్, సీపీవో బాబూరావు, ఆర్డీవో మంగీలాల్, భూపాల పల్లి మండల ప్రత్యేక అధికారిగా డీపీవో నారా యణరావు, మహాముత్తారం జిల్లా ఎగ్జిక్యూటి వ్ డైరెక్టర్ ఎస్సీసీడీఎస్ వెంకటేశ్వర్లు, కాటా రం డీహెచ్‌వో సంజీవరావు, భూపాలపల్లి ము న్సిపాలిటీకి ఇండస్ట్రీయల్ జీఎం సిద్ధార్థరెడ్డి, రే గొండ గ్రౌండ్‌వాటర్ ఆఫీసర్ శ్రీనివాస్, చి ట్యాల డీడబ్ల్యూవో చిన్నయ్య, గణపురం డీవీ ఏహెచ్‌వో కుమారస్వామి, మల్హార్‌రావు డీఏ ఫ్‌వో అవినాశ్, మొగుళ్లపల్లి డీఎస్‌సీడీవో సునీ త, పలిమెల డీఏవో విజయభాస్కర్, టేకు మట్ల డీబీసీడీవో శైలజ, మహదేవపూర్ డీఎల్ పీవో వీరభద్రయ్య, కొత్తపెల్లిగోరి మండలానికి అసిస్టెంట్ డీఆర్డీవో మంజులాదేవిని ప్ర త్యేక అధికారులుగా నియమిస్తూ కలెక్టర్ రా హుల్ శర్మ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

కుటుంబ సర్వే సమగ్రంగా ఉండాలి

- కలెక్టర్ టీఎస్ దివాకర
- సర్వేపై అవగాహన


పశుగణన వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

భూపాలపల్లి రూరల్/ ములుగురూరల్, అక్టోబర్ 29 : ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక, రాజకీయ, కులాల వారీగా సర్వేలో వివరాలు నమోదు చేయాలని భూపాలపల్లి, ములుగు జిల్లా కలెక్టర్లు రాహుల్‌శర్మ, టీఎస్ దివాకర అన్నారు. ఆయా జిల్లా కేంద్రాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై అధికారులకు వారు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ నవం బర్ మొదటి వారంలో రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టబోతున్నదని తెలి పారు. ఎన్యూమరేటర్లు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కుటుంబాల సమగ్ర సమాచార సేకరణ చేప ట్టాలని సూచించారు. సర్వే ద్వారా ప్రభుత్వ పథకాలు చిట్టచివరి పేద వారికి చేరేందుకు దోహదపడుతాయని తెలిపారు. పదిమంది ఎన్యూమరేటర్లను పర్యవేక్షణ చేసేందుకు ఒక సూపర్‌వైజర్‌ను నియమించినట్లు తెలి పారు. గ్రామంలోని 150కుటుంబాలకు ఒక ఎన్యూమ రేటర్‌ను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్‌కార్డు ప్రకారం కచ్చితంగా వివరాలు నమోదు చేయాలని అన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఈ సర్వే జరు గుతుందని, నవంబర్ 6వ తేదీ నుంచి సర్వే ప్రారంభమ వుతుందన్నారు. మండలాల వారీగా ఎన్యూమరేటర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. సర్వే అనంతరం వివరాలను డాటా ఎంట్రీకి ఆపరేటర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.

పశు గణనకు ప్రజలు సహకరించాలి

ములుగు రూరల్ : దేశ వ్యాప్తంగా నేటి నుంచి నాలుగు నెలలపాటు చేపట్టిన 21వ జాతీయ పశు గణ నన ప్రక్రియకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో పశు గణన వాల్‌పోస్టర్లను అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, పశు సంవర్ధక శాఖ అధికారి కొమురయ్యతో కలిసి ఆవి ష్కరించారు. జిల్లాలో 28మంది పశు గణనకర్తలు, 9మంది పర్యవేక్షకులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలోని 9మండలాల్లోని 336 రెవె న్యూ గ్రామాల్లో గణన జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 99,459 మంది కుటుంబాలను సర్వే చేసి గేదెలు, ఆవులు, కోళ్లు, గొర్రెలు, మేకలు లాంటి 16రకాల పశువులు, జీవాల సంఖ్యను లెక్కించి యాప్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు. ఈ గణన ఆధారంగా నిధులతోపాటు వ్యాధి నిరోధక టీకాలు, నట్టల వ్యాధి నివారణ మందులు వంటివి సరఫరా అవుతాయని అన్నారు. ప్రజలు, రైతులు పశుగణనకర్తలకు సహకరించి ఖచ్చితమైన వివ రాలను అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ నరసింహ, డాక్టర్ బీ నవత, పశు వైద్యాధికారులు పాల్గొన్నారు.

వీసీలో పాల్గొన్న అధికారులు

ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టివిక్రమార్క, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఈ వీసీ నిర్వహించారు. ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి కలెక్టర్ టీఎస్ దివాకర, అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, జిల్లా అధికారులు పాల్గొని వారి ప్రసంగాన్ని వీక్షించారు.

నేడు బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సంబురాలు

పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు జనార్దన్

కృష్ణకాలనీ, అక్టోబర్ 29 : ప్రతిపక్ష హోదాలో రూ.18,500 కోట్ల విద్యుత్ భారాన్ని ఆపడంలో బీఆర్‌ఎస్ విజయం సాధించిన సంద ర్భంగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నేడు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో విజ యోత్సవ సంబురాలు నిర్వహించనున్నట్లు అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొంటారన్నారు. జిల్లాలోని పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, జాగృతి నాయకులు, బీఆర్‌ఎస్వీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈఎస్‌ఎస్ యూనిట్లను గ్రౌండింగ్ చేయాలి

ఏటూరునాగారం, అక్టోబర్ 29 : ఈఎస్‌ఎస్ యూనిట్లను వారం రోజుల్లో గ్రౌండింగ్ చేయాలని ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా ఆదేశిం చారు. ఈ మేరకు రీజినల్ బ్యాంకు మేనేజర్లు, లీడ్ బ్యాంకు మేనేజర్లు, ఆయా శాఖల మేనేజర్లు, మండల అభివృద్ధి అధికారులతో ఈఎస్‌ఎస్ పురోగతిపై మంగళవారం పీవో సమీక్షించారు. ఈ సందర్భంగా 2021-ఆర్థిక సంవత్సరంలో మంజూరు చేసిన ఈఎస్‌ఎస్ యూని ట్లను పెండింగ్ చేయకుండా గ్రౌండింగ్ చేయాలని సూచించారు. ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకుండా ఉన్న బ్యాంకుల వివరాలు తెలు సుకున్నారు. సమావేశంలో ఏపీజీవీబీ రీజినల్ మేనేజర్ చైతన్యకు మార్, ఎస్బీఐ రీజినల్ మేనేజర్ అబ్దుల్‌రహీం, ఎస్‌వో సురేశ్‌బాబు, జేడీఎం కొండల్‌రావు పాల్గొన్నారు.

బాలసదనంలో దీపావళి వేడుకలు

ములుగురూరల్, అక్టోబర్ 29 : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగులోని బాలసదనంలో మంగళవారం రాత్రి బాలి కలతో దీపావళి వేడుకలను నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, జిల్లా ప్రధాన జడ్జి ఎస్‌వీపీ సూర్యచంద్రకళ, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కన్నయ్యలాల్ హాజ రయ్యారు. అనంతరం బాలసదనం పిల్లలతో కలిసి పటాకులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా వెల్ఫేర్ అధికారి శిరీష, జిల్లా బాలల పరి రక్షణ అధికారి ఓంకార్, బాలసదనం సూపరింటెండెంట్ వీ సుమతి, సోషల్ వర్కర్లు సంధ్య, జ్యోతి, రాజు, డీఎల్‌ఎస్‌ఏ సిబ్బంది ఉన్నారు.

ఎస్‌జీఎఫ్‌ఐ క్రీడలకు రాంచరణ్ ఎంపిక

వెంకటాపూర్, అక్టోబర్ 29 : మండల కేంద్రంలోని వేదవ్యాస పాఠశాల విద్యార్థి తనుగుల రాంచరణ్ ఎస్‌జీఎఫ్‌ఐ ఆటల పోటీలకు అండర్-17 విభాగంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎంపికయ్యాడు. జాకారంలో లోని జరిగిన సెలక్షన్స్‌లో రాంచరణ్ ఎంపిక కాగా పాఠ శాల హెచ్‌ఎం పోశాల వీరమల్లు, సూర్యప్రకాశ్, రాజయ్య, అచీవ్ మెంట్ సర్టిఫికెట్ అందజేసి అభినందించారు. కార్యక్రమంలో పీఈటీ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని అభినందించారు.

కార్మికులు అంకితభావంతో పనిచేయాలి

గణపురం, అక్టోబర్ 29 : సింగరేణి కార్మికులు అంకితభావంతో పని చేయాలని క్వారీస్ మేనేజర్లు భానుప్రసాద్, రాంబాబు కోరారు. మండలంలోని బసవరాజుపల్లి కేటీకే 8 ఇంక్లైన్‌లో పనిచేస్తూ ప్రమో షన్ పొందిన 47 మంది బదిలీ వర్కర్ ఉద్యోగులకు, జనరల్ మజ్దూర్ గా ప్రమోషన్ ఆర్డర్ కాపీలు అందజేశారు. ఈ సందర్భంగా మేనేజర్లు మాట్లాడుతూ సంస్థలో జనరల్ మజ్దూర్ ఉద్యోగుల ప్రాము ఖ్యతను వివరించి, వారి కీలక బాధ్యతలను గుర్తుచేశారు. ప్రమోషన్ పొందిన వారిలో మహిళా కార్మికులు కూడా ఉన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

యూనిఫాంలకు మెటీరియల్ అందజేత

గోవిందరావుపేట, అక్టోబర్ 29 : చల్వాయిలో మహిళలకు ఉష ఇంటర్నేషనల్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా చేపట్టిన కుట్టు మిషన్ శిక్షణను బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి రాంరెడ్డి, బీపీఎం గోవింద్‌చౌహాన్, ఏపీఎం నాగేశ్వర్‌రావు మంగళవారం పరిశీలించారు. ఈ మేరకు 260మంది విద్యార్థులకు యూనిఫామ్‌లను కుట్టడానికి మెటీరియల్‌ను అందజే శారు. కార్యక్రమంలో ఏపీడీ బాలస్వామి, ఉష ఇంటర్నేషనల్ డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ రాజ్‌కుమార్, ట్రైనింగ్ శిక్షణ అధికారి శ్రీదేవి, మం డల సమాఖ్య అధ్యక్షురాలు ప్రశాంతకుమారి, మహిళలు పాల్గొన్నారు.

వాగులో పల్టీలు కొట్టిన ఇసుక లారీలు

తాడ్వాయి, అక్టోబర్ 29 : మండలంలోని లవ్వాల స్టేజీ సమీపం లోని జనగలంచ వాగులో సోమవారం రాత్రి రెండు ఇసుక లారీలు పల్టీకొట్టాయి. గత వర్షాకాలంలో వంతెన పూర్తిగా దెబ్బతినడంతో ఎన్ హెచ్ అధికారులు తాత్కాలిక మరమ్మతులు చేసి వదిలేశారు. ఇసుక లారీల తాకిడికి వంతెనపై రెండు ఫీట్ల లోతుతో గుంతలు ఏర్పడటంతో తరుచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంకటాపురం, వాజేడు మండలాల్లోని ఇసుక క్వారీల నుంచి సోమవారం రాత్రి హైదరాబాద్ కు వెళ్తున్న రెండు లారీలు వేగంగా వచ్చి గుంతల్లో నుంచి వెళ్లడంతో అదుపుతప్పి వాగులో పడిపోయాయి. అధికారులు గత మూడేళ్లుగా ఇక్కడ తాత్కాలిక మరమ్మతులతోనే ముగిస్తున్నారని అంటున్నారు.

పురుగులమందు పిచికారీ చేస్తూ రైతు మృతి

తాడ్వాయి, అక్టోబర్ 29 : వరి పొలానికి పురుగుల మందు కొడుతూ ఎండ దెబ్బకు గురై చందా లక్ష్మీనారాయణ(45)అనే రైతు మృతిచెందిన ఘటన మండలంలోని బయ్యక్కపేటలో మంగళవారం మధ్యాహ్నం జరిగింది. లక్ష్మీనారాయణ తాను సాగు చేస్తున్న పొలా నికి మందు కొట్టేందుకు భార్య రాఘవేంద్రమ్మతో కలిసి వెళ్లాడు. మధ్యాహ్నం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో మందు కొడుతుం డగా అస్వస్థతకు గురై పొలంలోనే పడిపోయాడు. ఆస్పత్రికి తరలిం చేందుకు ప్రయత్నిస్తుండగా మృతిచెందినట్లు రాఘవేంద్రమ్మ తెలిపింది.

మద్యం తాగి ఆటో నడిపిన డ్రైవర్‌కు జైలు

కాటారం, అక్టోబర్ 29 : మద్యం తాగి ఆటో నడిపిన డ్రైవర్‌కు భూ పాలపల్లి ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జడ్జి జైలు శిక్ష విధించినట్లు ఎస్సై ఎం అ భినవ్ మంగళవారం తెలిపారు. మండలకేంద్రంలో వాహనాల తనిఖీ చేస్తున్న సమయంలో మద్యం తాగి ఆటో నడుపుతూ మహాముత్తారం మండలం జీలపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ కాపుల రాజు పట్టుబడి నట్లు చెప్పారు. అతడిని కోర్టులో హాజరుపర్చగా రెండు రోజుల జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధించినట్లు ఎస్సై వెల్లడించారు.

కోడిపందేల స్థావరంపై పోలీసుల దాడులు

గణపురం, అక్టోబర్ 29 : మండలంలో కోడిపందేలు ఆడుతున్న నిందితులను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. వారి వివరాల ప్రకారం. మండలకేంద్రం శివారు కొత్తపల్లిలో మక్తుమ్ అలీ ఇంటి ఆవరణలో కోడి పందేలు నిర్వహిసున్నారనే సమాచారంతో ఎస్సై రేఖ అశోక్ ఆదేశాలతో రెండో ఎస్సై లాల్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు చేశారు. రెండు కోళ్లు, రూ.వెయ్యి సీజ్ చేసి పదిమందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు. నిందితుల్లో షబ్బీర్, ఎస్‌కే బాబా, ఎస్‌కే మహబూబ్, ఎండీ అబ్బాస్, ఎస్‌కే సైదు, ఎస్‌కే నన్నేసాహెబ్, ఎస్‌కే సాదిక్, ఎండీ సలాబత్ ఖాన్, ఎస్‌కే ఇమామ్, బడేసాహెబ్ ఉన్నారు.

పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తిపై కేసు

మహదేవపూర్, అక్టోబర్ 29 : ఓ యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలి పారు. ఆయన కథనం ప్రకారం.. మహదేవపూర్ గ్రామానికి చెందిన సయ్యద్ అబ్దుల్ ఖలీక్ అదే గ్రామానికే చెందిన ఓ యువతిని పెళ్లి చేసు కుంటానని నమ్మించి శారీరకంగా వాడుకున్నాడు. సదరు మహిళ అత డిని పెళ్లి చేసుకోవాలని కోరగా 'నేను నిన్ను పెళ్లి చేసుకోను, మళ్లీ అడి గితే చంపుతా' అని బెదిరించాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మంగళవారం ఖలీక్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

చిట్యాల, అక్టోబర్ 29 : వెంచరామి గ్రామంలో ఇటీవల మరణిం చిన కొత్తపల్లి పద్మ, పబ్బు లచ్చమ్మ కుటుంబాలను మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అల్లం రవీందర్ మంగళ వారం పరామర్శించారు. కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, ఏరుకొండ రా జేందర్, కాసు కుమార్, బొమ్మ శరత్‌బాబు, పిట్ట సురేశ్, దామెర రా జు, నర్సయ్య, సంతు, కుమార్, లాలు, సురేశ్, పోషాలు పాల్గొన్నారు.